RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి169 పేజీలు 04 గురువారం04 డిసెంబర్2025

# ఇనాటి వరకు తెలంగాణకు పవన్ వ్యతిరేకమే

మన సాక్షి గొంతుక డెస్క్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు.పవన్ కళ్యాణ్ "తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైంది" అని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం," అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు.





## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు ఆహ్వానం

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని ఆహ్వానించారు.ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు.



## తెలంగాణ వైపు చూసేలా 'తెలంగాణ రైజింగ్'

మన సాక్షి గొంతుక డెస్క్ భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.అంతర్జాతీయ సదస్సు డిసెంబర్ 8 మరియు 9 తేదీల్లో జరగనుంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుండి వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రముఖులు, మేధావులు సహా 4,000 మందికి పైగా అతిథులుగా హాజరుకానున్నారు. ఈ భారీ సదస్సు ద్వారా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఉన్న ప్రత్యేకతను ప్రపంచ వేదికపై ప్రదర్శించాలని రేవంత్ సర్కార్ సంకల్పించింది.

# అదంతా అసత్య ప్రచారం




మన సాక్షి గొంతుక డెస్క్ గాంధీ భవన్‌లో జరిగిన డిసిసి అధ్యక్షుల సమావేశంలో తాను హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను బిజెపి నేతలు వక్రీకరించారని సీఎం మండిపడ్డారు. తన వ్యాఖ్యలకు ముందు వెనుక కట్ చేసి అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజేపికి డిపాజిట్ కూడా దక్కక పోవడంతో అసహనంతో ఉన్న ఆ పార్టీ నాయకులు తన వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని సీఎం విమర్శించారు. హిందూ దేవుళ్ళపై తాను ఎటువంటి వివాదస్పద వ్యాఖ్యలు చేయలేదని ఖండించారు.హిందూ దేవుళ్ళు, హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని తాను చెప్పానని సీఎం వివరించారు. హిందూ దేవుళ్ళు మూడు కోట్ల మంది ఉన్నారని, అందులో పలు సారూప్యతలు కలిగిన దేవుళ్ళు ఉన్నట్టే, పార్టీలోనూ పలురకాల వ్యక్తులు ఉంటారని డిసిసి అధ్యక్షులనుద్దేశించి చెప్పానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో అందరినీ కలుపుకుని పోవాలని, పార్టీ నేతగా ఎలా నడుచుకోవాలో చెప్పే ప్రయత్నంలో వివరించే క్రమంలో దేవుళ్ల గురించి ప్రస్తావించానే తప్ప కించపరుచలేదని సీఎం స్పష్టం చేసారు.

## రేవంత్ క్షమాపణలు చెప్పాలి



మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి.. రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువులను, హిందూ దేవుళ్లను అమానించడమే తమ కార్యాచరణగా కాంగ్రెస్ పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. తన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు

## ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం



మన సాక్షి గొంతుక డెస్క్ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు.ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఫ్రీ ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.



# చలమయ్య జ్ఞాపకార్థం తనయులు వస్త్రాల పంపిణీ.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 3 హైదరాబాద్ పసుపులేటి చలమయ్య పసుపులేటి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి తనయులు పసుపులేటి మల్లేష్ పసుపులేటి వినోద్ మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో బుధవారం రోజున వృద్ధులు మరియు వికలాంగులకు వస్త్రాలు దానం చేశారు. ఈ సందర్భంగా పసుపులేటి వినోద్ మాట్లాడుతూ తన తండ్రి తల్లి వారు బ్రతుకున్న కాలంలో పేదవారికి సహాయం చేసే మంచి మనసున్న వారిని గుర్తు చేస్తూ వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక ఆశ్రమంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు ఈ సేవలు ఉపయోగపడతాయని వారి స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు యధావిదంగా కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి తనయుడు మరియు మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమం సెక్రటరీ తుమ్మల్ షేక్ అలీ వృద్ధులు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అతిగా గంజాయి సేవించి ఆటోలో ఇద్దరు యువకుల దుర్మరణం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 3 హైదరాబాద్ అతిగా గంజాయి సేవించి చంద్రయనగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి మెట్రో రైల్వే స్టేషన్ కింద రోమన్ హొటల్ వద్ద ఇద్దరి యువకులు ఆటోలో మరణించారు. పోలీసుల వివరాల ప్రకారం జహంగీర్ ఇర్ఫాన్ గంజాయి అధిక మోతాదులో తీసుకోవడం కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు. ఆటోలో లభించిన సిగరెట్లు గంజాయి ఆనవాళ్ళ ప్రకారం అధిక మోతాదులో తీసుకోవడంతో వారు చనిపోయినట్లు వారు తెలిపారు. వీరితో మరొక వ్యక్తి ఉన్నాడని సీసీటీవీలో గమనించిన పోలీసులు అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్ కి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో కలిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గారిని ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



న్యూఢిల్లీపెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం మన సాక్షి గొంతుకపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలతో కలిసి నేడు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీప్రియాంక గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.డిసెంబర్ 8%-%9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయేతెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు హాజరు కావాల్సిందిగా వారిని ఆహ్వానించినట్లు ఎంపీ వంశీ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు మరియు “తెలంగాణ రైజింగ్ 2047” రోడ్‌మ్యాప్ పై చర్చించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ వేదికపై ఆవిష్కరించనున్నట్లు ప్రతినిధి బృందం వివరించింది.సమ్మిట్ తెలంగాణ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, జాతీయ స్థాయిలో సహకారం అత్యంత ముఖ్యమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.




# బాలానగర్ లో బిజెపి నూతన కమిటీ ఏర్పాటు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 3 హైదరాబాద్ బాలానగర్ లో భారతీయ జనతా పార్టీ నూతన కమిటీ ఏర్పాటు చేసింది. 120 డివిజన్ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీగా కేంసారం రూప వారణాసి సునీత బాడీ సెక్రటరీగా కంబ్లీ సుజాత గా ఎస్ ఈ మోర్చా జనరల్ సెక్రెటరీ ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కేంసారం రూప మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన భారతీయ జనతా పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే బాలనగర్ లో పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసే దిశగా ముందుకు పోతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం సాధిద్దాం



బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 3 హైదరాబాద్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి స్ఫూర్తితో దేశవ్యాప్తంగా బిసి రాజ్యాధికారం సాధిద్దామని అందుకు శ్రీకాంత్ చారి త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలి లో శ్రీకాంతాచారి 16 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.సామాజిక తెలంగాణ లక్ష్యాన్ని సంపూర్ణం చేయడానికి బీసీ సమాజం కంకణం కట్టుకోవాలని, తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన 1400 మంది తెలంగాణ అమరవీరుల లక్ష్యాన్ని చేరుకునేందుకు బీసీ రాజ్యాధికారం సాధించుకునేందుకు కంకణం కట్టుకోవాలని ఎలాంటి త్యాగానికైనా వెనకాడ రాదని ఆయన కోరారు. బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు జింకల భాస్కర్ మాట్లాడుతూతెలంగాణ దశాబ్దాల కాలంగా పరాయి పాలనలో వలసవాదుల పాలనలో చిక్కి దోపిడీకి గురైందని స్వరాష్ట్ర ఏర్పడితే నీళ్లు,నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగ సమస్య పరిష్కారం ఉందని ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని ఆశతోని తన ప్రాణత్యాగం చేశాడని కానీ బంగారు తెలంగాణ కాస్త గత పాలకుల వల్ల బాదల తెలంగాణ గానే మిగిలిందని ఇప్పటికైనా సామాజిక తెలంగాణ ఏర్పడాలంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలవారు ఐక్యమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు యామిని వీరయ్య బీసీ ఎస్సి, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ మండల కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య,కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్,ఏమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఇంజమూరి రాములు కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురోజు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి మండలఅధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ ని క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి... సిపిఐ నేత నారాయణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 3 హైదరాబాద్ తెలంగాణ ప్రాంతం గురించి దిష్టి వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సిపిఐ నేత నారాయణ తీవ్రంగా ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ ను క్యాబినెట్ నుంచి బర్త్ ఆఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అతని వల్ల తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఐక్యత చెడిపోయే ప్రమాదం ఉంది అని తెలుగు ప్రజలు భౌగోళికంగా విడిపోయారు తప్ప వారి మధ్య ఎలాంటి శత్రుత్వ భావాలు లేవని పవన్ వ్యాఖ్యల వల్ల తారతమ్యాలు ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. గతంలో చేగువేరా వైపు ఉన్న పవన్ ఇప్పుడు సావర్కర్ శిష్యుడు అయ్యాడని ఎద్దేవా చేశారు సనాతన ధర్మం అంటూ తిరుగుతున్నాడు ఆయన పదవిలో ఉండి ఉపయోగం లేదంటూ ఆయన తీవ్రంగా మండిపడ్డారు.



# హిందువులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ డిమాండ్మన సాక్షి గొంతుక న్యూస్ : మందమర్రి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి అనంతరం రోడ్డుపై బాటాయించి నిరసన తెలియచేసారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఎస్సీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోడ్డ మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలతో దాడి చేయడం తెలంగాణ సమాజం చేసుకున్న దురదృష్టమని ఆలోచన లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నందుకు సిగ్గుపడుతున్నామని ఒక హిందూ కుటుంబంలో జన్మించి హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడడం హిందూ సమాజం పై దాడి చేయడమని వారి మనోభావాలను దెబ్బతీయడం అని అన్నారు గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి హిందువుల ఆరాధ్య దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి సంబంధించిన ఏడుకొండల జోలికి పోయినందుకు అతనికి ఏమి జరిగిందో దేశవ్యాప్తంగా ప్రజలకు అందరికీ తెలుసు కాబట్టి హిందూ దేవుళ్ళ జోలికిపోయి వారి ఆగ్రహానికి గురి కావద్దని ఇతవు పలికారు హిందూ సమాజంలో తన కుటుంబం కూడా ఒకటని గ్రహించి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు కాబట్టి తెలంగాణ ప్రజలకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కాలంలో అనేక హిందూ దేవాలయాలపై దాడి జరిగితే కనీసం స్పందించని ముఖ్యమంత్రి ఎవరి మెప్పు కోసం పనిచేస్తున్నాడో చెప్పాలన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ ఉపాధ్యక్షుడు శెనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, గాదె రాములు, పట్టణ కార్యదర్శి దుర్గం సత్యంబాబు, పోషంపెల్లి శేఖర్,కొంతం రాజు, జక్కుల మహేష్, అల్లంల నాగేష్, పోషంపెల్లి శ్యాంసుందర్,శ్రీనివాస్, ప్రవీణ్,తిరుపతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెన్నెముక దివ్యాంగుడు సాటి వెన్నెముక బాధితుడికి సహాయం




మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (04 డిసెంబర్ 2025):హమాలీ కూలీ చేస్తూ జీవనాన్ని సాగిస్తూ రోజులు గడుపే జంగస్వామి గత 12 ఏళ్ల క్రింద బిల్డింగ్ మీద నుండి కిందపడి వెన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామం పేద కుటుంబానికి చెందిన స్వామి కి ఇంటి వద్ద వీల్ చైర్ లేక ఇంట్లో నుండి బయటికి వెళ్లలేక ఇంట్లోనే కుమిలిపోతుండడంతో, తన ద్వారానే విషయాన్ని తెలుసుకున్న వెన్నెముక బాధితుడు, ఎస్సిఐఎటి (స్పైనల్ కార్డ్ ఇంజురిన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) సంఘం సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి అనిల్ వెంటనే గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుతో మాట్లాడి జంగ స్వామికి ఫోర్ జా వీల్ చైర్ ను అందించి మానవత్వాన్ని చాటుకుని జంగస్వామికి వీల్ చైర్ లేని లోటును తీర్చాడు.అనంతరం కుటుంబ సభ్యులు గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుకు, తుమ్మలపల్లి అనిల్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొమురవెల్లి మల్లన్న దేవస్థానం తాత్కాలిక మూసివేత



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (03 డిసెంబర్ 2025): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానములో తేది 14 డిసెంబర్ 2025 రోజున శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం సదర్భంగా శ్రీ స్వామి వారు అమ్మవార్ల మూలవిరాట్లకు పంచరంగుల అలంకరణ చేయుచున్నందున 07 డిసెంబర్ 2025 రోజున రాత్రి 8 గంటల 30 నిమిషముల నుండి తేదీ 14 డిసెంబర్ 2025 ఉదయం 6-00 గంటల వరకు తాత్కాలికముగా నిలుపుదల చేయబడును, ఉత్సవ మూర్తుల దర్శనము మాత్రమే కల్పించబడును. తిరిగి తేది 14 డిసెంబర్ 2025 ఉదయం 6-00 గంట ల నుండి శ్రీ స్వామి వారు, అమ్మవార్ల మూలవిరాట్ దర్శనము కల్పించబడును. ఇట్టి విషయము శ్రీ స్వామి వారి భక్తులకు సమాచారము అని ఈ సందర్భంగా టంకశాల వెంకటేశ్ కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## హిందువులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



మన సాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణాపూర్ : మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు అనంతరం రోడ్డుపై బాటాయించి నిరసన తెలియచేసారు ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షుడు కూన్సత్ సంతోష్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలతో దాడి చేయడం తెలంగాణ సమాజం చేసుకున్న దురదృష్టమని ఆలోచన లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నందుకు సిగ్గుపడుతున్నామని ఒక హిందూ కుటుంబంలో జన్మించి హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడడం హిందూ సమాజం పై దాడి చేయడమని వారి మనోభావాలను దెబ్బతీయడం అని అన్నారు గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి హిందువుల ఆరాధ్య దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి సంబంధించిన ఏడుకొండల జోలికి పోయినందుకు అతనికి ఏమి జరిగిందో దేశవ్యాప్తంగా ప్రజలకు అందరికీ తెలుసు కాబట్టి హిందూ దేవుళ్ళ జోలికిపోయి వారి ఆగ్రహానికి గురి కావద్దని ఇతవు పలికారు హిందూ సమాజంలో తన కుటుంబం కూడా ఒకటని గ్రహించి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు కాబట్టి తెలంగాణ ప్రజలకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న కాలంలో అనేక హిందూ దేవాలయాలపై దాడి జరిగితే కనీసం స్పందించని ముఖ్యమంత్రి ఎవరి మెప్పు కోసం పనిచేస్తున్నాడో చెప్పాలన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ వైద్య శ్రీనివాస్, జిల్లా నాయకులు ముద్దసాని శ్రీనివాస్, ఒరగంటి సాయి కృష్ణ,బద్రి సతీష్,మోతుకూరి దేవేందర్,తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న విద్యార్థి

## నాయకుడు కాసోజు శ్రీకాంతాచారి:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న విద్యార్థి నాయకుడు కాసోజు శ్రీకాంత్ చారి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ అన్నారు. బుధవారం శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలొదిలిన యువకుడు, యావత్ తెలంగాణ జాతిలో చైతన్యం రగిలించడానికి అమరుడైన ఉద్యమ కెరటం శ్రీకాంత్ చారి అని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త, కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సాల్వచారి, అజయ్ కుమార్, రవి యాదవ్, రాజేష్, పవన్ గౌడ్ ఉన్నారు.




## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా తో ఉండాలి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 03 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం వెల్గటూర్ పోలీసు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ వెల్గటూర్ లోని విద్యార్థులకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో వివిధ కొత్త మార్గాల్లో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఎప్పటికప్పుడు అలాంటి నేరలపట్ల అవగాహన పెంచుకోవాలని అపరిచితమైన వ్యక్తులతో ఫోన్లోసంభాషించడం,తెలియని వారికి ఓటిపి, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం, మొదట నకిలీ లాభాలు చూపించి తర్వాత పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించేవారి పట్ల,లోన్ యాప్ ల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపినారు డిజిటల్ అరెస్ట్,లాటరీ పట్ల అవగాహన కల్పించారు,అనవసరమైన లింకులను ఓపెన్ చేయరాదని, తెలియని వారికి డబ్బులు పంపకూడదని విద్యార్థులుగంజాయి,మాదకద్రవ్యాలుకు బానిస కాకుండా క్రమశిక్షణతో ఉండాలని తెలియజేసినారు. అంతేకాకుండా ఎవరైనా సైబర్ మోసానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల కార్యక్రమానికి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ పరిధిలోని టైం స్కూల్ నందు 51వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని శాలువాతో మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న మాట్లాడుతూ గ్రామీణ ఆటలు కనుమరుగైపోతున్న తరుణంలో కబడ్డీ ఆటను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు.రాష్ట్రంలో కబడ్డీ క్రీడకు మన నల్గొండ జిల్లా ప్రసిద్ధి అని పేర్కొన్నారు.అనుముల మండలం హాలియా పట్టణ కేంద్రంలోని,టైం స్కూల్లో నిర్వహించిన బాలికల కబడ్డీ టోర్నమెంట్ కి విచ్చేసిన 34 జిల్లాల బాలికలకు మూడు రోజులు రెండు పూటలా మహా అన్నదానం కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న జ్యోతి ప్రజ్వలన,జాతీయ పతాకం, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, నల్గొండ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహ్మద్ హాఫీజ్ ఖాన్,హాలియ మున్సిపాలిటీ ఛైర్మన్ యడవెల్లి నరేందర్ రెడ్డి,అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి,హాలియ మున్సిపాలిటీ మార్కెట్ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్,హాలియ మున్సిపాలిటీ మాజీ మార్కెట్ ఛైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మహేందర్ రెడ్డి,షేక్ అబ్బాస్,టైం స్కూల్ ఛైర్మన్(బ్రదర్స్) మందా నరేందర్ రెడ్డి,మందా నర్సిరెడ్డి,టైం స్కూల్ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి,షేక్ ముస్తాఫ,షేక్ అన్వర్,ప్రభాకర్,34 కబడ్డీ జట్టు బాలికల సభ్యులు,కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కోడుమూరు వెంకటరెడ్డి,చామల సురేందర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,నితిన్,చామల మధుసూదన్ రెడ్డి,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,భరత్ తేజ,శ్రీను,శ్రీను, సతీష్ మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చా . ఆశీర్వదించి గెలిపించండి

సత్తుపల్లి డిసెంబర్ 3 మన సాక్షి న్యూస్:సత్తుపల్లిజిమండలంలోని, సిద్దారం గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉ%శీ%డి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే సిద్దారం గ్రామ రూపురేఖలు మారుస్తానని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి, తోటకూరి లక్ష్మణ్ రావు. అన్నారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ ఎస్ టీ. కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని, ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం, కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎమ్మెల్యే:







సత్తుపల్లి డిసెంబర్ 3 మన సాక్షి న్యూస్:దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ క్యాంప్ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3 బుధవారం ఉదయం 9 గంటలకు సత్తుపల్లి సిద్దారం రోడ్ నందు గల స్వర్ణిక దివ్యాంగుల సేవా ఆశ్రమం నందు, టీజీ ఆర్టీసీ,ఉచిత బస్ పాస్ క్యాంప్ నిర్వహించబడును. ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఆశ్రమ నిర్వహకులు వలపర్ల రవికుమార్ మాట్లాడుతూ ఈ పాస్ డీలెక్స్ వరకు 50% రాయితీ వరకు పనిచేస్తుంది. ఈ క్యాంప్ కు వచ్చే దివ్యాంగులు ఆధార్ జిరాక్స్ , సదరం జిరాక్స్ ఒక పాస్ ఫోటో తమ వెంట తీసుకురావాలని కొరకు ఈ కార్యక్రమం సత్తుపల్లి నియోజక శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి చేతుమీదగ జరుగుతుంది. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల వికలాంగుల సోదరి సోదరా మనులు అందరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో,దివ్యాంగులందరూ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ప్రారంభోత్సవానికి



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలహాలియా పట్టణ కేంద్రంలోని,టైం స్కూల్లో నిర్వహించిన బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో క్రీడ కవాతు తో స్వాగతం.జ్యోతి ప్రజ్వలన,జాతీయ పతాకం, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే 33 జిల్లాల నుండి,34 బాలికల కబడ్డీ జట్టుతో క్రీడా కవాతుతో,గౌరవ వందనాన్ని స్వీకరించిన గౌరవ అతిథి.బాలికల కబడ్డీ జట్టును ఉద్దేశించి విలువైన సూచనలు,సలహాలు,మెలుకవలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని కబడ్డీ ఆటలో దేశంలోనే ప్రధమంగా ఉంచాలని,ఉత్తమ బాలికలుగా,మహిళలుగా దేశానికే ఉన్న తేవాలని సూచిస్తూ మన ప్రాంత క్రికెటర్ అరుంధతి లా మన ప్రాంతానికిమంచి పేరును తీసుకురావాలని గొప్పగా చెప్పారు.క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని హాలియా ప్రాంతంలో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటుకు హామీ ఈ ప్రారంభోత్సవంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ హాఫీజ్ ఖాన్ ,హాలియా వ్యవసాయ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్,34 కబడ్డీ జట్టు బాలికలసభ్యులు,కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మ్యాచ్ రిఫరీలు, కబడ్డీ కోచ్ లు,టైం స్కూల్ యాజమాన్యం,పట్టణ ప్రజలు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులతో కలిసి హాజరైన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి



## నామినేషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్..

జగిత్యాల జిల్లా డిసెంబర్ 3 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలోని గ్రామ ల లో నామినేషన్ సెంటర్లను కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం ఉదయం పరిశీలించారు. నామినేషన్ సెంటర్లో వసతులు ఎలా ఉన్నాయి. నామినేషన్ వేసే అభ్యర్థులకు ఇబ్బందులు ఏమైనా ఎదురవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ జరగాలి అని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ వెంట గొల్లపెల్లి మండల తహసీల్దార్ అబ్దుల్ మజీద్, ఎంపీడీవో నీలగిరి రవీందర్రావు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొన్న కారు, స్పాట్లో ముగ్గురు యువకులు మృతి:




సత్తుపల్లి డిసెంబర్ 3 మన సాక్షి న్యూస్ :సత్తుపల్లి పట్టణం.ప్రభుత్వం హాస్పటల్, వియం.బంజర వైపు నుండి సతుపల్లి వెళ్తు కిష్టారం, అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ (18సం) మార్సకట్ల శశి, (11సం) చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ (25 సం) అక్కడికక్కడే మృతి చెందగా పార్థివదేహాలని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు.. హాస్పటల్ మార్చురీలో పార్థివదేహాలని సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్%ష్టం% దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లకు స్కూల్ బస్సుల సహకారం. సత్తుపల్లి రవాణా శాఖ అధికారుల సమావేశం.



సత్తుపల్లి, డిసెంబర్ 3, మన సాక్షి న్యూస్:రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్కూల్ బస్సులను అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను కోరారు. ఈనెల 17న జరిగే మూడవ విడత ఎన్నికల కోసం అవసరమైన రవాణా ఏర్పాట్లపై బుధవారం సత్తుపల్లి ప్రాంతీయ రవాణా కార్యాలయంలో సమావేశం జరిగింది. సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (వాహనాల నోడల్ అధికారి) జె.ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎం.వి.ఐ రాజశేఖర్, ఏ.ఎం.వి.ఐ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, సింగరేణి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యారు. ఈ మండలాల్లో కలిపి సుమారు 160 స్కూల్ బస్సులు ఉన్నట్లు అధికారులు వివరాలు సేకరించారు. పోలింగ్ సిబ్బంది, సామాగ్రి తరలింపునకు 16, 17 తేదీల్లో ఈ బస్సులను సిద్ధంగా ఉంచాలని శ్రీనివాసరావు కోరారు.తమదైన బాధ్యతగా భావిస్తూ ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సహకరిస్తామని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు, ఇస్మాయిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో శంకర్పల్లి బస్ స్టేషన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: రాజేష్ గౌడ్ గండేటి:శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ నిరుపయోగంగా మారింది. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు లేక చిమ్మ చీకటిగా మారి విద్యార్థులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. ఆరు నెలలు గడుస్తున్నా బస్ స్టేషన్ లో కంట్రోలర్ అధికారి లేదు. ప్రజలు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు ఇకనైనా పట్టించుకుని విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, కంట్రోలర్ అధికారిని నియమించాలని మండల, పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:జనగామ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడికంటి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘము నాయకులు జంగోని కర్ణాకర్, గ్రామ బీజేపీ నుండి దారావత్ రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దారావత్ జయరాం,కాంగ్రెస్ నాయకులు రాజబోయిన యాకయ్య,కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దిండిగాలా కర్ణాకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ ఉపాధ్యక్షులు గుడిపెల్లి సదేశ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ సతీష్,బానోత్ శ్రీనివాస్,గుడిపెల్లి యాదగిరి,కాటబోయిన గోవర్ధన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతి రాజలింగం,మాజీ ఎంపిటిసి బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు ఉచ్చంతల లక్ష్మీనారాయణ,బైరగోని శ్రీనివాస్ బానోతు రమేష్,మహమ్మద్ యాకుబ్ పాషా,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్షక నియామకపత్రం అందుకున్న ధన్వంతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షురాలుగా శ్రీమతి ధన్వంతి లకావత్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జనగామ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని,ఓట్ చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,జిల్లాలో పార్టీ బలోపేతం చేయుటకు చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రభుత్వానికి కార్యకర్తలకు సమన్వయం చెయ్యకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నూతన అధ్యక్షులకు కాంగ్రెస్ అధిష్టానం సూచనలు చేశారు.ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ పార్టీ అధ్యక్షులకు,పార్టీ ఇంచార్జ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక సహాయం




మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు–ముత్యంపేట గ్రామంలోని అగ్ని ప్రమాదం జరిగిన బాధితుల కుటుంబాలకు పెద్ద మనసుతో జిల్లా సమైక్య జగిత్యాల వారి ఆధ్వర్యంలో 1,50,000 రూపాయలను ప్రమాదం జరిగిన 30 కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబం చొప్పున 5000 జిల్లా సమైక్య నుండి ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా ప్రమాదం జరిగిన కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని జగిత్యాల జిల్లా అదనపు గ్రామీణ అధికారి సునీత తెలిపారు. ఏపీ డి సునీత ఐదు స్టవ్ లను డొనేట్ చేశారు.బాధితుల కుటుంబాలకి ఆర్థిక సహాయం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరోజన, జిల్లా ప్రాజెక్టు మేనేజర్స్ రమేష్,నారాయణ,ఏపీఎం గంగాధర్, సి బి ఓ ఆర్డిటర్స్ దేవయ్య, సంతోష్, డిపిఎం నాగేశ్వరరావు, రమేష్,నారాయణ ఏపీఎం గంగాధర్, సి సి హుస్సేన్, విమోచన, గంగ రాజం,, కృష్ణమోహన్, మల్లేశం,అశోక్, మల్యాల మండల అధ్యక్షురాలు ఆమని, కార్యదర్శి అన్విత, మల్యాల మండల అకౌంటెంట్ సరిత, మల్యాల,ముత్యంపేట వివోఏలు అధ్యక్షులు సంఘ సభ్యులు మరియు మల్యాల మండల ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన పలు మహిళా సమైక్య సంఘాలు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ముత్యంపేట సరస్వతీ గ్రామ సంఘం మరియు కొండగట్టు జై హనుమాన్ గ్రామ సంఘం బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు అన్ని కలిసి బాధితులకు నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ చేశారు. జై హనుమాన్ గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు 22 వేల రూపాయలు, శ్రీరామ గ్రామ సంఘం, 8 వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఈఏపీ డి మేడం సునీత, మల్యాల మండల ఏ పి ఎం దేవరాజ్, సీసీ గంగారాజం, మల్లేశం, కృష్ణమోహన్, అశోక్, మండల సమైక్య అధ్యక్షురాలు ఆమని, మండల కార్యదర్శి అన్విత, ఎమ్మెస్ అకౌంటెడ్ సరిత, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏ పొనగంటి సుధా, ఆకుల సుమలత, గాజుల సుధా, బోట్ల లక్షిత, రజిత, జల, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ఘనంగా.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం:

సత్తుపల్లి. డిసెంబర్ 3.మన సాక్షి: న్యూస్సత్తుపల్లి పట్టణం. సిద్ధారం రోడ్డు నందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్వర్ణిక చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, వికలాంగులకు ఆర్. టీ. సి. బస్ పాస్ లను అందజేసిన, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొండగట్టు బాధితులకు ఆర్థిక సాయం అందించిన

# బజరంగ్ సేన యూత్

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక చేయూతగా బజరంగ్ సేన యూత్ సభ్యులచే సేకరించిన 16,500 రూపాయలు బాధితులకు ఆర్థిక చేయూతగా బుధవారం కొండగట్టు లో అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు విష్ణువర్ధన్, భగవాన్, మధు,మనోజ్, రోహిత్, అఖిల్, రోహిత్,సాయితేజ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గ్రామ పంచాయతీ ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...ఎస్ఐ పసుపులేటి మధు.. నడికుడ గ్రామ%శీ%లో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపొడు ఎస్సై పసుపులేటి మధు జరగనున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్షన్లలో భాగంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా హామీ ఇవ్వడం గానీ గొడవలు సృష్టించడం గాని , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం గాని చేస్తేలఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.నడికుడా గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు జరుపుకోవాలని మరియు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్ఐ మధు హెచ్చరించారు



# హిందూ దేవుళ్లను రేవంత్ రెడ్డి అవమాన పరిచారు


మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసి సీఎం రేవంత్ రెడ్డి హిందువులను అవమాన పరిచారని బీజేపీ పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ అన్నారు.వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధనకార్యదర్శి తోకల ఉమరణి హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.హిందువులంటే కాంగ్రెస్ కు ద్వేషమని మరోసారి రేవంత్ రెడ్డి మాటల్లో రుజువు అయిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను అవమానపరచడం ముమ్మాటికి తప్పు అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివరాజ్ యాదవ్,జిల్లా ఉపాధక్షులు దేవరాయ ఎల్లయ్య,శశిధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి హరీష్,జగదీష్,జిల్లా కార్యదర్శి రవిరాజా,పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్,మురళి గౌడ్,ఓబీసీ టౌన్ అధ్యక్షులు అశోక్,సురోజు హరీ,బీజేవైఎం క్రాంతి,రాజు,రఫ్తార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు



# సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జోగు వెంకటయ్య గౌడ్ బుధవారం నామినేషన్ వేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడూ అండగా ఉండి మీకు సేవ చేస్తానని అన్నారు.నాకు గ్రామంలోని ప్రజల జీవనస్థితి గతులపై అవగాహన ఉందని ఒక అవకాశం ఇస్తే గత 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధికి నోచుకోలేని పాలనకు విముక్తి పలికి,గ్రామ అభివృద్ధికి పాటుపడి,గ్రామ రూపురేఖలు మారుస్తానని అన్నారు నేను మీకు అందరికీ సుపరిచితుడనని నన్ను ఆశీర్వదించి ఓటెయ్యండి మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష అని అన్నారు.సర్పంచ్ జనరల్ సీట్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి కుల్కచర్ల గ్రామాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా తను పని చేస్తానని ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాలో ఎలాంటి స్వార్ధ ప్రయోజనాలు లేవని ఈ విషయం మీకు అందరికీ తెలుసని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, గ్రామ అధ్యక్షులు కడుమూరి రాంరెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# శంకర్‌పల్లిలో బరిలో ఉన్న 96 మంది సర్పంచ్, 513 మంది వార్డుల అభ్యర్థులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం శంకర్‌పల్లి మండల పరిధిలో మంగళవారంతో ముగిసింది. 24 గ్రామపంచాయతీలకు 119 మంది సర్పంచ్ అభ్యర్థులు, 210 వార్డులకు 542 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. బుధవారం 96 మంది సర్పంచ్, 513 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈనెల 6వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు.


# పోచన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎండి పిరోజ్...



## ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వండి..

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** చిన్న రామచర్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వాలని చిన్న రామచర్ల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆజాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, గ్రామంలో మరింత అభివృద్ధి మిగిలిపోయిందని, ఈసారి సర్పంచ్గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా శ్రేయస్ కోసమే ఐదు సంవత్సరాలు కష్టపడ్డామని, ప్రజల కోసమే ఈ రాజకీయ జీవితం అని అన్నారు. ప్రజలకు ఆపదలో అండగా నిలిచిన రోజులు ఉన్నాయని, ఎప్పటికీ స్థానికంగా ఉండి ప్రజల మధ్యలో ఒక్కడిగా నిలిచిన మాకు మరో అవకాశం కల్పించాలని కోరారు.

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కార్యకర్తలు, నాయకులు, ఎండి ఫిరోజ్ కు మద్దతు తెలుపుతూ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎండి ఫిరోజ్ ను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన గ్రామ కార్యకర్తలకు, ప్రజలకు, నాయకులకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ,సర్పంచ్ ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళుతూ అందరిని కలుపుకొని బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ నిధులు తీసుకురావడానికి పోరాటం చేస్తానని, ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి మార్గం చూస్తానని హామీ ఇచ్చారు. మీ ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని ప్రజలకు వేడుకున్నారు.




## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నీల కవిత మురళి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజలు ఆశీర్వదిస్తే కొడవటూర్ గ్రామంలో అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీల కవిత మురళి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మండల నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కొడువటూరు గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నామని, ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని ,నిధుల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందు నేనుంటానని, వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే మీ ఓటు ప్రధానమని, మీ ప్రధానమైన ఓటు వేసి అభివృద్ధికి నాంది పలకాలని వేడుకున్నారు.



## స్థానికంగా ఉండి ఆపదలో ప్రజలను కాపాడుకుంటా...

### బోనకొల్లురు సర్పంచ్ అభ్యర్థి తేలు బుచ్చమ్మ కిష్టయ్య

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంలోని,** బోన కొల్లూరు గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా తేలు బుచ్చమ్మ కిష్టయ్యపోటీ చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, గ్రామ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యానని తెలిపారు.గ్రామంలో పలు సమస్యలపై తమకున్న అవగాహనతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పరిశు భ్రత%-%పచ్చదనం, తాగునీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు,మహిళలకు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం వంటి అంశాలు తన ప్రాధాన్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయంలో ప్రజలతో కలిసి మెలిసి ఉండి, వారి ఆపదలో ఆదుకున్న రోజులు ఉన్నాయని తెలియజేశారు. రాజకీయ అనుభవంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతానని తెలియజేశారు. ఆత్మీయతతో గ్రామ ప్రజలు నమ్మకం ఉంచితే మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానికులు వారి అభ్యర్థిత్వాన్ని స్వాగతించడంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

## అభివృద్ధిని చూసి మరోసారిఅవకాశంఇవ్వండి..


### మీ మూసిని రాజు సర్పంచ్ అభ్యర్థి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**గ్రామంలో గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ఆ అభివృద్ధిని చూసే మీరు ఓటుని వేయాలని కట్కూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మూషిని రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నప్పుడు సర్పంచిగా గెలిచి ప్రజలకు సమస్య అనేది లేకుండా చేశానని ఆపదలో అండగా నిలవడం జరిగిందని, గ్రామంలో గతంలో సీసీ రోడ్డు నిర్మాణాలు, నీటి కొరత కష్టాలనుండి ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. స్థానిక నుండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, రోజు మీ ముందు ఉండే మీతో కలిసి ఉండే నాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం కల్పించాలని ఈ అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని కోరారు.

### అవకాశం ఇవ్వండి గ్రామాన్ని

## అభివృద్ధి పథంలో నడిపిస్తా...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని శివరాత్రి పూజిత తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి, జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లక్ష్మాపూర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ముందుండి పరిష్కరిస్తానని గ్రామంలో ఎవరికి ఆపద ఉన్న అండగా నిలిచి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**ప్రజా గొంతుక మూసాపేట్** అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించిన హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి 18కళాశాల మహా పడిపూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావుఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, అయ్యప్ప మాలధారులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారికి ప్రత్యేక పూర్వక ఆశీర్వచనాలు అందించారు. పవిత్రమైన ఈ పడిపూజలో స్వామి భజనలు, పుష్పాభిషేకాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారీ సంఖ్యలో భక్తులు దర్శనం కోసం హాజరై స్వామి ఆశీస్సులను పొందారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, మాలధారులతో రాజేశ్వరరావు గారు సత్సంగం నిర్వహించి వారి సేవాభావాన్ని అభినందించారు. సమాజంలో ఆధ్యాత్మికత, నీతి%-%నిజాయితీ, సేవా దృక్పథం మరింతగా పెరగాలని స్వామి అయ్యప్ప దీవెనలు కోరుకున్నారు.ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, భక్తసమాజం మరియు సేవకులకు రాజేశ్వరరావు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బాధితులకు భరోసా..ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్

**మన సాక్షి గొంతుక/మల్యాల,** నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యంపేట (కొండగట్టు) కొండగట్టులో జరిగిన అగ్నిప్రమాద సంఘటనలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ ముత్యంపేట ఆధ్వర్యంలో 15000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి మల్లేశం,సామల సతీష్, బాలే వంశీకృష్ణ, పంజాల మహేష్,పులి అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర కమీషన్, రాష్ట్ర కమీషన్ అని వేరుగా కాకుండా ఒకే కమీషన్‌గా నేరుగా డీలర్లకు చెల్లించాలని...



పెద్దపెల్లి జిల్లా. రామగుండం మన సాక్షి గొంతుకపెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గవీలుకాని పక్షం లో కేంద్ర కమీషన్‌ను ట్రెజరీల ద్వారా కాకుండా రాష్ట్ర కమీషన్‌ల మాదిరిగా కమీషనరేట్ ద్వారా నేరుగా చెల్లించాలని..... దొడ్డు బియ్యం సుమారు 10 నెలలుగా నిల్వ ఉండడం వలన పురుగులు పట్టి, ఆ పురుగులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్న సన్న బియ్యానికి కూడా సోకి నాణ్యత కోల్పోతున్నందున వెంటనే వాపసు తీసుకెళ్లాలని.... ఈరోజు సివిల్ సప్లయ్ కమీషనర్ మెమొరాండం సమర్పించడం జరిగింది.జాయింట్ కమీషనర్ రాథోడ్ సర్ గారు మాట్లాడుతూ ... 5 నెలల కేంద్ర కమీషన్ కు సంబంధించి జిల్లా ట్రెసరరీ ల నుండి టోకెన్ లభించిన వెంటనే డబ్బులు విడుదల చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి. సాధిక్ పాష తదితరులు పాల్గొనడం జరిగింది.





## పురపాలక సంఘం కార్మికులు, ఆధ్వర్యంలో, వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముట్టా రాగమై,

సత్తుపల్లి డిసెంబర్ 3 మన సాక్షి న్యూస్:సత్తుపల్లి పట్టణం.

సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతన వాహనాలను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అనంతరం మున్సిపాలిటీలోని కార్మికులకు యూనిఫామ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందంచే ఆటపాట



మన సాక్షి గొంతుక రామగుండ నియోజకవర్గంరామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో బుధవారం రోజున మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందంచే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మరియు రేవంత్ రెడ్డి పాలనపై కళాకారులు పాటలతో డప్పు వాయిద్యాలతో డివిజన్ ప్రజలకు తెలియజేశారని ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు, అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందం నిర్వహించిన ఆటపాట కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గురించి.మరియు ఆరు గ్యారెంటీల గురించి ఉచిత బస్సు,సన్న బియ్యం,ఉచిత కరెంటు, తెల్ల రేషన్ కార్డుల గురించి ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి కళాకారులు ఆటపాట ద్వారా ప్రజలకు తెలియజేశారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మా ఒకటోవ డివిజన్ ప్రజలకు గర్జన బృందం వారి పాటల ద్వారా ఆటల ద్వారా డప్పు వాయిద్యాలతో తెలియజేసినందుకు తెలంగాణ సంస్కృతి సారథి కళాకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్,కొంద్ర వెంకన్న,దయా నర్సింగ్,దయా సుధాకర్ (గర్జన), జనగామ రాజనర్సు,ఈదునూరి పద్మ,సానగొండ రవి,జిన్నా రమా, మంతని స్పందన,శ్వేతా,ఉప్పు స్పందన,దారంగుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ అరెస్ట్ బెదిరింపులను నమ్మొద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:వరంగల్ సిపి సంప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి స్థానిక ఏబీవీ జూనియర్ కాలేజ్ నందు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి ఎవరూ మోసపోవద్దని అధికారులు విద్యార్థులను హెచ్చరించారు."ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా,జనగాం సీఐ సత్యనారాయణ రెడ్డి,ఎస్సై చెన్నకేశవులు మరియు పోలీసు సిబ్బంది విద్యార్థులకు సైబర్ నేరాలు,మోసాలు,వాటి నివారణపై వివరంగా అవగాహన కల్పించారు.మీ వ్యక్తిగత సమాచారాన్ని ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీ లు ు ఎవరితోనూ పంచుకోవద్దు,అపరిచిత లింకులు,ఏపీకే ఫైల్ అటాచ్‌మెంట్లను క్లిక్ చేయకండి,తెరవకండి,"డిజిటల్ అరెస్ట్" పేరుతో వచ్చే బెదిరింపులను అసలు నమ్మకండి అని పలు సూచనలు చేశారు.డబ్బు బదిలీ చేయమని,నగదు తీసుకురమ్మని చెప్పే ఎలాంటి అభ్యర్థనలను పట్టించుకోకండి.మీరు ఏదైనా సైబర్ మోసానికి గురయ్యారని అనుమానం వచ్చిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్,సంబంధిత అధికారులను తప్పనిసరిగా సంప్రదించండి అని విజ్ఞప్తి చేశారు.

## సీఎం, డిప్యూటీ సీఎం తో కలిసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

### సహా కేంద్ర మంత్రులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మన సాక్షి గొంతుక రామగుండం నియోజకవర్గన్యూఢిల్లీజిపెద్దపల్లి ఎంపీ డా. గడ్డం వంశీకృష్ణ , ముఖ్యమంత్రి.శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు తెలంగాణకు చెందిన ఇతర ఎంపీలతో కలిసి నేడు న్యూఢిల్లీలో గౌరవప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మర్యాదపూర్వకంగా కలిసి, డిసెంబర్ 8%-%9తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు.ఆపై పార్లమెంట్‌లో రక్షణ శాఖ మంత్రిరాజ్‌నాథ్ సింగ్ రైల్వే, ఐటీ %ద% సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ %ద% పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గారితో విడివిడిగా సమావేశమై సమ్మిట్ ఆహ్వాన పత్రాలను అందించారు.ఈ సమావేశాల్లో సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల విస్తరణ మరియు భవిష్యత్ ప్రాధాన్యత అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది.ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధి దిశలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికికేంద్ర%-%రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకం అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు తెలిపారు.

